ప్రతిదానికి పందెం కాసే అతను పోలీసులకు ఎందుకు దొరికాడు?

కప్పగంతుల మల్లిఖార్జునరావు కథ

# పందెం

క్రికెట్ ఆట మంచి రసపట్టులో వుండగా కరెంట్ పోయింది.

'ఛీ! వెధవ టీవీ' క్రికెట్ పిచ్చివున్న అశోక్ చిరాకు పడ్డాడు.

'నాయనా అశోక్. ఉట్టి పుణ్యానికి నా టీవీ నెందుకు తిడ్తావు! ఆ కరెంట్ వాళ్లని తిట్టు. ఇంక ఈ సాయంకాలం దాకా ఇంతే సంగతులు. కరెంట్ రాదు'

'కరెంట్ రాకని పోకని ఆ బ్రహ్మదేముడు కూడా చెప్పలేడు. అంత ఖచ్చితంగా రాదని నువ్వెలా చెప్పగలవు?'

'చెప్పగలను. ఇక ఇప్పుడు కరెంట్ రాదు. కావాలంటే పందెం వెయ్యి. వంద — వెయ్యి — ఎంతైనా సరే' దిలీప్ ఛాలెంజింగ్‌గా అన్నాడు.

'అంటే నీకీ పందెం పిచ్చి ఇంకా పోలేదన్నమాట! కానీ నీతో పందేలుకట్టి చిన్నప్పట్లాగా వోడిపోవటానికి నేను పిచ్చివాడిని కానులే'

'అలా రా దారికి. పందెం కాయటం పిచ్చికాదు. ఒక వ్యక్తి ఆత్మ స్థయిర్యానికి నిదర్శనం' గర్వంగా అన్నాడు దిలీప్.

చిన్నప్పటి నుంచి అతనంతే.

'అంగీకరిస్తున్నాను కానీ ఇప్పుడేం చేద్దాం. పోనీ ఉబుసుపోక వొకకథ చెప్పనా?' అశోక్ కథకుడు.

'నాకు సెంటిమెంటల్ ట్రాష్ నచ్చదని నీకు తెల్సుకదా? కథలు వాస్తవ జీవితానికి అద్దం పట్టాలి. పఠితను కాల్పనిక జగత్తులోకి లాక్కుపోకూడదు'

'అయితే సాహిత్యాన్ని గురించిన నీ



అభిప్రాయంలో కూడా మార్పు లేదన్న మాట! పోనీ నేనో కథ చెప్తాను. పూర్తిగా కాదు. జస్ట్. అది వాస్తవమో కాదో చెప్పినాకు సలహా ఇవ్వు. దాని ప్రకారం కథ రాసుకుంటాను. ప్లీజ్...'

అశోక్, దిలీప్‌లు కాలేజీలో క్లాస్‌మేట్స్ అండ్ ఫ్రెండ్స్. ఛదువు కాగానే దిలీప్‌కి ఆరక్కులో ఉద్యోగం వచ్చింది. అశోక్

ఇంకా నిరుద్యోగి. ఇద్దరికీ పెళ్ళికాలేదు. ఉద్యోగ ప్రయత్నం మీద అశోక్ ఆ ఉదయమే వచ్చాడు. ఫ్రెండ్ గదిలోనే దిగేడు.

అంగీకార సూచకంగా దిలీప్ తలూపగానే అశోక్ కథ చెప్పసాగేడు.

"అర్ధరాత్రి—

రెండో ఆట సినిమా వదిలిపెట్టేరు.

మనోరమ ఒంటరిగా రోడ్డు మీద వెళ్తోంది.

ఆమె ఆ వూరికి కొత్త. బంధువులింటికొచ్చింది. ఎప్పటి నుంచో తాను చూడాలనుకుంటున్న పాత సినిమా 'దొంగరాముడు' ఆ ఊళ్లో ఆడుతున్నట్లు ఆమెకు రాత్రి భోజనాల దగ్గర తెలిసింది. ఆ రోజే ఆఖరి రోజు. బంధువులింట్లో అందరూ ఒకటికి రెండుసార్లు ఆ సినిమా చూశారు.

అంచేత ఆమె ఒంటరిగా సినిమాకు వెళ్ళింది.

ఆమె చిన్నప్పటి నుంచి ధయిర్యస్తురాలు. సినిమాలు, నవలలు విపరీతంగా చదువుతుంది. వాటిల్లో హీరోయిన్లలా తనుకూడా కొన్ని చిన్న చిన్న సాహసాలు చేద్దామన్న కోరిక వుంది. అంచేత తనకోసం సినిమా హాలు దగ్గరికి ఎవరినీ రావద్దంది.

సన్నగా ఈల విన్పించి ఆమె వెనక్కి తిరిగి చూసింది.

ఎవడో ఒక బండ మనిషి ఆమెను వెంబడిస్తున్నాడు.

దొంగకాదు కదా? ఆమె మెడను తడుముకుంది.

మూడు సవర్ల బంగారు గొలుసు. తల్లితో పోట్లాడి వేసుకొచ్చింది. అదీగాక చేతికి రెండు గాజులు — చెవులకి రింగులు... అమ్మో!

ఆమె అటూ ఇటూ చూసింది. కనుచూపు మేరలో ఎక్కడా రిక్షా కనబడలేదు.

రోడ్డుమీద జనం క్రమంగా పలుచబడుతున్నారు.

అయినా ఆమె ధయిర్యం తెచ్చుకుని గబగబా అడుగులు వేయసాగింది.

అతను తనను వెంబడిస్తున్నాడని, దొంగని ఎందుకనుకోవాలి?

ఈల వేసుకుంటూ అతనికి అలవాటు అయివుండవచ్చుకదా?

కొంచెం దూరం నడిచి ఆమె మెయిన్ రోడ్డును వదిలి పక్కసైనులోకి తిరిగింది. తిరుగుతూ తను చూసిన సినిమాల్లో, చదివిన నవలల్లో సాహస వనితల పాత్రల్ని గుర్తుతెచ్చుకుంది.

అయినా వాడు వెంబడించినంత మాత్రాన ఏమవుతుంది? ఏదన్నా చేయబోతే తను ఊరుకుంటుందా? అరిస్తే జనం తలుపు తెర్చుకొని రారూ? తను ఊళ్లోనే వుంది కాని అడవిలో లేదుకదా?

ఆమె దురదృష్టమేమో! ఆ సైనులో వీధి దీపాలు వెలిగి లేవు. మనుష్య సంచారమూ లేదు. శీతాకాలం కావటంవల్ల అంతా తలుపులు బిగించుకొని లోపల పడుకొని వున్నారు.

ఆమె వెనక్కి నెమ్మదిగా తల తిప్పి చూసింది.

చీకట్లో నల్లటి ఆకారం!

ఆ బండ మనిషే అయివుంటాడు. ఏదో ఆశించే తన వెంటబడ్డాడు వాడే. కాపీ ఏమిటి? తన సొమ్ము దొంగిలించటానికా? తనపై అత్యాచారాన్ని జరపటానికా? ఏమో! వెధవ — రెండూ చేయవచ్చుగా?

అవసరమైతే అతడి నెలా ఎదుర్కోవాలో ఆలోచిస్తూ ఆమె చకచక నడవసాగింది.

అల్లంత దూరంలో ఒక ఇంట్లో వెలుగు! ఎవరో మేలుకొని వున్నట్లుంది.

అక్కడికి చేరితే ఇంక ఫర్వాలేదు.

ఇంతలో ఆమె భుజం పై చెయ్యి పడింది. ఒళ్ళు జిల్లుమంది!

'బుల్లీ. సాహసవంతురాలివే నువ్వు! నీ సాహసం చూశాక నీతో సర్దాగా ఈ రాత్రి గడిపెయ్యాలని పిస్తోంది. మర్యాదగా నాతో వస్తావా? లేకపోతే బలవంతంగా ఎత్తుకు పొమ్మంటావా?'

ఆమె భయపడలేదు. అయితే వీడు దొంగకాదన్నమాట! తనని కోరుకుంటున్నాడు.


ఆమెకు పెళ్ళి కాలేదు. పెళ్ళికోసం ఆమె తపిస్తోంది. పురుష స్పర్శతో ఆమె ఆ భావనలు క్షణకాలం రేకెత్తాయి... అంతలో వాస్తవం గుర్తుకొచ్చింది.

వాడీ బండమనిషి. రౌడీ వెధవ. తనని పెళ్ళి చేసుకోడు. అయినా రౌడీ వెధవ వాడితో తనకి పెళ్ళేమిటి? ఛీఛీ... బజారు వెధవ...

'ఏమిటే బుల్లీ ఆలోచిస్తున్నావ్? ముందు నీ శరీరం మీదవున్న సొమ్ము ఇలా ఇవ్వు. ఆ తర్వాత నీ అసలు సొమ్మును ఇద్దువుగాని!

అతనామె మెడ మీద చెయ్యివేసేదు. రెండో చేతితో ఆమె నడుం పట్టుకున్నాడు. చీరెకుచ్చిళ్లను...

ఆమె క్షణంలో అలెర్టయింది. ధయిర్యంతో పాటు బలాన్ని తెచ్చుకూంది.



'వదులు. వన్నొదులు. రక్షించండి. రక్షించండి.'' ఆమె అరుస్తూ కుచ్చెళ్ళాడతీసే వాడి చెయ్యిని బలవంతంగా లాగే ప్రయత్నం చేసింది.

గొంతు దగ్గరికొచ్చిన చెయ్యిని కసిక్కున కొరికింది.

అతని పట్టు సడలింది. అయితే అతని చెయ్యి ఆమె చీరెకుచ్చెళ్లని అంతలో లాగివేసింది.

చీరెను అతని చేతిలోనే వుండనిచ్చి ఆమె పరుగెత్తింది.

వెనక మంచి అతను తరుముకొస్తున్నాడన్న భయంతో పరుగెత్తింది.

పరిగెత్తి పరిగెత్తి లైటు వెలుగుతున్న ఇల్లు చేరి బదబదా తలుపు తట్టింది.

'ఎవరూ?'

తలుపు తెరిచీ తెరవగానే ఆమె లోపలికి దూరింది. తలుపు తెర్చిన వ్యక్తిని చూడలేదు. లోపలికి వెళ్ళి తనే తలుపువేసింది.

'మీరు.. మీరు...' తలుపు తెర్చిన యువకుడామెను విస్వెరపోయి చూస్తూ అన్నాడు.

ఆ యువకుడిని ఆమె అప్పుడు చూసింది, లుంగీ, బనీను వేసుకుని అతను అర్ధ నగ్నంగా వున్నాడు. అతని అందం ఆమెను ఆ స్థితిలో కూడా ఆకర్షించింది.

అవును. తనక్కావల్సింది ఇలాంటి పురుషుడు. ఇతను తనను పెళ్ళి చేసుకుంటే. ఎంత బాగుంటుంది?

ఆమె చుట్టూ చూసింది. బ్రహ్మచారి గది అది. ఆ గదిలో అతను తను తప్ప మరెవరూ లేరు. గోడల మీద సెక్సు బొమ్మలు, బల్లమీద సెక్సు బొమ్మవున్న నవల వున్నాయి.

'మీ చీర..' అతను తలవంచుకుని సిగ్గుగా అన్నాడు.

ఆమెకు అతనితో జరిగింది జరిగినట్టు చెప్పాలనిపించలేదు. అలా చెప్తే తన కోరిక నెరవేరుతుందో నెరవేరదో? సెక్స్ ఎరుగనట్టు సిగ్గుపడ్తున్నాడు మానవుడు!

'ఎవరో రోడీ వెధవ — బండ వెధవ నా వొంటి మీద సొమ్ము లాక్కోటానికి ప్రయత్నించాడు. వాడితో పోరాటంలో నా చీరె వూడిపోయింది.'

'అలాగా! ఎవడు వాడు? ఎక్కడున్నాడు? వాడికి బుద్ధి చెప్పి మీ చీరె మీకు తీసుకొచ్చి ఇస్తామండండి. అయినా ఆడ కూతుర్ని ఒంటరిగా చూస్తే చాలు ప్రతి వెధవకు ఏదో అత్యాచారం చెయ్యాలని బుద్ధి పుట్టే రోజులొచ్చాయి... ఛీఛీ...'

తలుపు తియ్యబోతున్న అతని చెయ్యిని పట్టుకుని ముందుకు లాగిందామె.

'మిమ్మల్ని చూస్తే నాకేమనిపిస్తున్నదో తెల్సా?'

'ఏమనిపిస్తున్నది?'

'నన్ను చూస్తే మీకు అనిపించనిది. ఏమిటో చెప్పకోండి. చూద్దాం' అతను చెప్పలేక తెల్లబోయి చూస్తున్నాడు.

'హిదొట్టి మట్టెబుర్ర. ఐవాంట్ టు రేప్‌యు' అంటూ ఆమె లైటు ఆర్పివేసింది.

* * *

''వాన్‌సెన్స్. ఆడది మగాడిని రేప్ చెయ్యుట మేమిటి? అన్ నేచురల్. నువ్వు

చెప్పిన స్థితిలో వున్న స్త్రీని ప్రవరాఖ్యుడు లాంటి పురుషుడైనా సరే రేప్‌చేసి తీరుతాడు' దిలీప్ చిరాగ్గా అన్నాడు.

'అప్పుడు అది మామూలు కథ అవుతుంది. మగాడిని ఆడది రేప్‌చేయటం కొత్తగా వుంటుంది. థ్రిల్లింగ్‌గా కూడా వుంటుంది కదా?'

'కొత్తదనంకోసం, థ్రిల్‌కోసం వాస్తవాన్ని తిప్పి రాస్తావా? ఆ హీరో అంత ఇమ్‌పొటెంట్ వాడిగా చిత్రిస్తావా? నేనొప్పుకోను'

'ఇంతలో అవాస్తవమేమిటో నాకు బోధపడలేదు దిలీప్. హీరోయిన్‌కి సాహసాలు చేయాలన్న కోరిక వుంది. పురుషుడి కోసం తపిస్తోంది. ఆ రౌడీ స్పర్శతో ఆమెలో కోరిక విజృంభించింది. కానీ ఆమె దొంగ కావటంవల్ల అతడిని అసహ్యించుకొంది. తనకు తగ్గ అందమైన యువకుడు కనబడగానే ఆమె కోరికను ఇక అణుచుకో లేకపోయింది. అయితే అతను వొట్టి బుద్ధావతారం. అంచేత ఆమె సాహసం చేసింది. అతడిని రేప్‌చేసింది' అశోక్ విడమర్చి చెప్పేడు.

''నో. నువ్వు అన్నట్లు అతను బుద్ధావతారం కాదు. సెక్స్ నవలను చదివి అతనా సమయంలో వుద్రేకంగా వున్నాడు. ఆమె చీరె లేకుండా లంగా, జాకెట్టుతో లోపలికి ప్రవేశించింది. ఎత్తయిన ఆమె వక్షోజ సౌందర్యం అతడిని వూరించింది. ఆమె అతడిని రక్షించమని అర్థించింది. ఎవరో రౌడీ వెధవ తనను మానభంగం చేయబోయాడని చెప్పింది. అతనసలు మంచివాడే. కానీ ఆ స్థితిలో అతని మంచితనాన్ని, ఆకర్షణ వోడించింది. అతను తలుపులు బిగించాడు. ఆమె అరిచింది. కానీ అప్పుడు ఆ ఇంట్లో అతనొక్కడే వున్నాడు. ఇంటి వాళ్ళు ఏదో ఊరికెళ్లారు. అంచేత ఆమెనతడు నిర్భీతితో స్వేచ్ఛగా రేప్‌చేసేడు. తనివితీరా అనుభవించా డు.'

'దిలీప్. నా కథలో వాస్తవం లేకపోవచ్చు. కానీ థ్రిల్ వుంది. నీ కథలో థ్రిల్లూలేదు. వాస్తవమూ లేదు.'

'ఉంది. ఎందుకంటే ఇది వాస్తవంగా జరిగిన కథ'



## ఋజువు

''అబద్ధం. పచ్చి అబద్ధం లాయర్‌గారూ. నేను నా కోడల్ని కిరసనాయిల్ పోసి తగలెట్టానన్న మాట మాటకి మూరు పాళ్ళు అబద్ధమే'' గొల్లుమంది సూర్యమణి కోర్టులో.

కరిగిపోయిన లాయర్ అడిగాడు.

''పోనీలేమ్మా. నువ్ చంపలేదు. నిజమే కానీ రుజువేదీ?''

''నన్ను నమ్మండి లాయర్‌గారు. నేనునా కోడలిమీద పోసింది కిరసనాయిల్ కాదు. పెట్రోల్. ఇంతకన్నా రుజువేం కావాలినీ?''

—ఋషిశ్రీ (కమ్మపాలెం)

'నేను నమ్మను.'

'అయితే పందెం వెయ్యి. నిరూపిస్తాను' దిలీప్ ఆవేశంగా అన్నాడు.

'నా ఉంగరం, చేతి గడియారం పందెం వేస్తున్నాను. నువ్వు చెప్పినకథ వాస్తవమని నువ్వు నిరూపించాలి. కానీ నిరూపించలేవు.''

దిలీప్ పెట్టె తెరిచి ఒక కవరు తీసేడు.

'ఈ ఉత్తరం చదువు. పందెం ఓడిపోయానని నువ్వే ఒప్పుకొంటావు'

అశోక్ ఉత్తరం చదివేడు.

'కంగ్రాచ్యులేషన్స్ దిలీప్. పందెం నువ్వే గెలిచావు. కానీ నువ్వు ఒక అమ్మాయిని రేప్‌చేసే వంటే నమ్మలేకపోతున్నాను.'

'కానీ నమ్మక తప్పదుకదా? అది వాస్తవం. ఆ అమ్మాయి తనని పెళ్ళి చేసుకోమని కోరుతూ స్వయంగా రాసిన ఉత్తరం అది.'

'అయితే పెళ్ళెందుకు చేసుకోలేదు?'

దిలీప్ బిగ్గరగా నవ్వేడు.

'బీకాజ్ రేప్‌చేసిన పిల్లను పెళ్ళిచేసుకోటం అసహజం కనుక. కట్నం లేకుండా పెళ్ళి చేసుకోటానికి మా ఫాదర్‌ని ఒప్పించటం బ్రహ్మాతరం కాదు కనుక. తనని రేప్ చేసేనని ఆమె ఎవరికీ చెప్పుకోలేదు. చెప్పుకొన్నా ప్రూఫ్ చేయలేదని నాకు తెలుసుకనుక.'

ఇప్పుడు అశోక్ బిగ్గరగా నవ్వేడు.

'నిజమే దిలీప్. ఆ అసహాయతను ఆధారం చేసుకొనే స్త్రీల జీవితాంతో నీలాంటి పురుషులు ఆడుకుంటున్నారు. కానీ ఇక ఇప్పుడు ఆమెను పెళ్ళి చేసుకోక నీకు తప్పదు దిలీప్. ఎందుకంటే నువ్వు నిన్న పందెంలో గెలిచావు. కానీ నేను నీ చేత నిజం చెప్పించటం అన్న పందెంలో గెలిచాను.'

'అంటే ఆ అమ్మాయి పక్షాన నువ్వు పోలీసులకి చెప్తావా?'

'అక్కర్లేదు. మన సంభాషణంతా రికార్డు అవుతూనేవుంది.'

'అంటే నన్ను మోసం చేసేవన్నమాట! ఇందులో నీకేం లాభం? ఆ అమ్మాయికి నీకు సంబంధమేమిటి?'

అశోక్ మెల్లగా నవ్వేడు. అప్పుడు ఒక అమ్మాయి లోపలి కొచ్చింది.

'ఈ విషయం నేను చెప్తాను దిలీప్. నీ చేత రేప్ చేయబడిన నా బ్రదర్ అతను.'

ఇంతలో ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు లోపలికొచ్చారు.

'థాంక్స్ అశోక్. మీరేగెలిచారు.'

'థాంక్స్ చెప్పాల్సింది నాకు కాదు ఇన్స్‌పెక్టర్.'

'మరెవరికి? ధైర్యంగా రిపోర్టిచ్చిన మీ సిస్టర్‌కా?'

'కాదు. ప్రతిదానికి పందెం కాయటం అన్న దిలీప్ బలహీనతకు.'

❋